# Awareness Programme on Cheruva APP (26-04-2019)

To create awareness on Cheruva App, Women's Studies Centre of our college organised an awareness programme with women police station ACP Smt. Srilakhmi to all the women participants of free summer coaching camp organised by KBN College on 26th April, 2019. In the programme she said that law and order is most crucial and plays an important role in development of society. She said ownership should be taken by both police and public to maintain law and order by organising series of debates.

Explaining the concept of Cheruva App, she said it is a platform for public engagement in policing Sunrise state AP. Public debates on policing issues will be organised periodically across the state. Through Cheruva programme they would control Law and order problem besides solving problems faced by the women.

She said to cut down cybercrimes, new technology was being adopted by the department. She further said that Shakti teams are developed to protect and support the women in the city. Shakti teams would protect the ladies from eve teasing and other problems. She appealed to the people to be part of Cheruva to control criminals.

ఈనాడు
epaper.eenadu.net

## చేరువతో మహిళలకు రక్షణ



సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీలక్ష్మి, హాజరైన విద్యార్థినులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** మహిళలకు అండగా ఉండటంతో పాటుగా అనేక సమస్యలకు చేరువ వల్ల పరిష్కారం దొరుకుతుందని మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ శ్రీలక్ష్మి అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో పోలీసుశాఖ చేపట్టిన చేరువ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతలతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేరువ ద్వారా సాధ్యం అవుతందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో నగరానికి నేర రహిత నగరంగా చూడాలన్నారు. విద్యార్థినులను వేధించడం, మీద చేతులు వేయడం వంటివి కూడా తప్పిదమేనన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసుశాఖ ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటుందని పేర్కొన్నారు. యువతులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ శక్తి బృందాలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తుందని తెలిపారు. కళాశాలలు, పాఠశాలలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, వేధింపులు వంటి వాటి బారిన పడకుండా ఈ బృందాలు కాపాడతాయన్నారు. పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్సై కృష్ణ, మహిళా సాధికారత కన్వీనర్ కృష్ణకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Date : 27/04/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 01

# మహిళలకు అండగా.. 'చేరువ'



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీలక్ష్మి

**వన్‌టౌన్, ఏప్రిల్ 26 (ప్రభన్యూస్):** పోలీసు శాఖచే ఏర్పాటు చేయబడిన చేరువ కార్యక్రమం మహిళలకు అండగా ఉంటుందని పోలీస్ స్టేషన్ ఏసీపి శ్రీలక్ష్మీ చెప్పారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో పోలీస్ శాఖ చేపట్టిన చేరువ కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీలక్ష్మీ మాట్లాడుతూ శాంతి భద్రతలతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేరువ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సైబర్ క్రైమ్‌ను అరికట్టటంలో పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటుందన్నారు. విద్యార్థినులకు అండగా ఉండేందుకు పోలీస్ శాఖ శక్తి బృందాలను నగరంలో వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ బృందాలు విద్యార్థినులకు అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ ఇతర సమస్యల నివారణకు కృషి చేస్తారని చెప్పారు. మారుతున్న విధానాలకు అనుగుణంగా నేరవృత్తిలో చోటు చేసుకుంటున్న కొత్త విధానాలను అరికట్టటంలో ప్రజల్ని భాగస్వామ్యం చేయటమే చేరువ లక్ష్యమన్నారు. విద్యార్థినులకు పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు, బాలకార్మిక వ్యవస్థ వంటి అంశాలపై అవగాహన కల్గించారు. ఎస్సై కృష్ణ మహిళా సాధికారత వేదిక కన్వీనర్ కృష్ణకుమారి, శక్తిటీం సభ్యులు పాల్గొన్నారు.

Sat, 27 April 2019
https://epaper.prabhanews.com/c/38879723



చేరువ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీలక్ష్మీ

# మహిళలకు అండగా 'చేరువ'

## -మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ శ్రీలక్ష్మీ

ప్రజాశక్తి - భవానీపురం

పోలీసు శాఖ చేరువ కార్యక్రమం ద్వారా మహిళలకు అండగా ఉంటుందని మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ శ్రీలక్ష్మీ అన్నారు. వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో పోలీసు శాఖ చేపట్టిన చేరువ కార్యక్రమంపై అవగాహన సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతలతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేరువ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ కృషిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో నగరాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్ళవచ్చన్నారు. సైబర్ క్రైమ్‌ను అరికట్టడంలో పోలీసు శాఖ ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటుందన్నారు. విద్యార్థినులకు అండగా ఉండేందుకు పోలీసు శాఖ శక్తి బృందాలను నగరంలో వినియోగిస్తుందన్నారు. ఆ బృందాలు విద్యార్థినులకు అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ ఇతర సమస్యల నివారణకు కృషిచేస్తారన్నారు. మారుతున్న విధానాలకు అనుగుణంగా నేరవృత్తిలో చోటు చేసుకుంటున్న కొత్త విధానాలను అరికట్టడంలో ప్రజల్ని భాగస్వామ్యం చేయటమే చేరువ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థినులకు ఫోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, లైగింక వేధింపులు, బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. కృష్ణ, మహిళా సాధికారక వేదిక కన్వీనర్ కృష్ణకుమారి, శక్తి టీమ్ తదితరులు పాల్గొన్నారు.

Sat, 27 April 2019
epaper.prajasakti.com/c/38883512

# 'Cheruva' helps women a lot: ACP



ACP Srilakshmi addressing students

HANS NEWS SERVICE

**Vijayawada:** Through Cheruva programme, the police will support women, said women police station ACP Srilakshmi.She participated as chief guest at an awareness programme organised by the KBN College's women empowerment cell on Cheruva. Addressing the students on Friday, the ACP said that through Cheruva programme, they would control law and order problem besides solving problems faced by the women. She said to cut down cyber crimes, new technology was being adopted by the department. She further said that Shakti teams are deployed to protect and support the women in the city. Shakti teams would protect college going ladies from eve-teasing and other problems. She appealed to the people to be part of Cheruva to control criminals.

Later, she explained about POCSO Law, raging, eve-teasing, ill-effects of child marriages and child labour.



# 'చేరువ'తో మహిళలకు రక్షణ

**వన్‌టౌన్:** పోలీసు శాఖ చేపట్టిన 'చేరువ' ద్వారా మహిళలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు మహిళా పోలీసుస్టేషన్ ఏసీపీ శ్రీలక్ష్మి అన్నారు. కేబీఎన్ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో పోలీసు శాఖ చేపట్టిన 'చేరువ'పై అవగాహనా సదస్సు కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీలక్ష్మి మాట్లాడుతూ శాంతిభద్రతలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో నగరాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని సూచించారు. సైబర్ క్రైమ్‌ను అరికట్టడంలో పోలీసు శాఖ ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటుందన్నారు. విద్యార్థినులకు అండగా ఉండేందుకు పోలీసు శాఖ శక్తి బృందాలను నగరంలో వినియోగిస్తుందన్నారు. ఆ బృందాలు



**మాట్లాడుతున్న ఏసీపీ శ్రీలక్ష్మి**

విద్యార్థినులు అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. విద్యార్థినులకు పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్థాలు, బాలకార్మిక వ్యవస్థ వంటి అంశాలు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ కృష్ణకుమారి, శక్తి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.